# తొలి వెలుగు

శుక్రవారం,
26 నవంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## కలలు తీరిన వేళ..!



లక్నో,తొలివెలుగు:ఆసియాలోనే అతిపెద్ద..ప్రపంచంలో నాలుగోది కానున్నభారీ ఎయిర్‌పోర్టుకు ప్రధాని మోడీ భూమి పూజ చేశారు. ఉత్తరప్రదేశ్ జెవార్లో దీన్ని నిర్మిస్తున్నారు. 70 ఏళ్ల తర్వాత యూపీ కలలన్నీ సాకారం అవుతున్నాయని ఈ సందర్భంగా మోడీ చెప్పారు.దేశ రాజధాని ఢిల్లీకి చేరువలో ఉండే ఈ విమానాశ్రయం విస్తీర్ణం 1,300హెక్టార్లు.తొలి దశ పనుల కోసం రూ. 10,050 కోట్లు ఖర్చు పెడుతున్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## "వేలా"యుద్ధం..సిద్ధం



ముంబై,తొలివెలుగు: ఐఎన్ఎస్ వేలా రంగంలోకి దిగింది. ముంబైలోని నావల్ డాక్ యార్డులో నేవీ చీఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ సమక్షంలో జలప్రవేశం చేసింది.ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతా అంశాన్నిదృష్టిలో పెట్టుకుంటే వేలా పనితనం నేవీకి అదనపు బలమన్నారు కరంబీర్ సింగ్. భారత తీర ప్రాంతాన్నిఇది రక్షించగలదన్న నమ్మకం తనకుందని చెప్పారు.ఫ్రాన్స్‌నావల్ గ్రూప్‌తో కలిసి ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ ఐఎన్ఎస్ వేలాను తయారు చేసింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కేసీఆర్‌కు మరో షాక్



కరీంనగర్,తొలివెలుగు: అనుకున్నదే అయింది. టీఆర్ఎస్‌కు మరో సీనియర్ నేత రాజీనామా చేశారు. కరీం నగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ గులాబీ గూటి నివదిలేశారు. ఈమేరకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు ఆయన రాజీనామాలేఖను పంపారు. "టీఆర్ఎస్‌లో చేరినప్పటి నుంచి అధిష్టానం ఏది చెబితే అదే చేశా..ఎమ్మెల్సీని చేస్తానని మాట ఇచ్చి తప్పారు.ఇలా చాలాసార్లు జరిగింది.కనీసం మిమ్మల్ని కలుద్దామని అనుకున్నామీరు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు"అంటూ రాజీనామా పత్రంలో కేసీఆర్‌ను కడిగి పారేశారు రవీందర్ సింగ్.ఆయన్ను బుజ్జగించేందుకు చాలా ప్రయత్నాలే జరిగాయి.నామినేషన్ వెనక్కి తీసుకుని

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## రైతుగోడు పట్టదా..?




హైదరాబాద్,తొలివెలుగు:

**కేసీఆర్ పై టికాయత్ ఫైర్**
**వాళ్లు బీజేపీకి 'బీ' టీమ్?**

రైతుల ఉద్యమంపై టీఆర్ఎస్ వైఖరేంటో చెప్పాలని డిమాండ్‌చేశారుకిసాన్ సంయుక్త మోర్చా నాయకుడు రాకేష్ టికాయత్. హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర రైతు సంఘాలు చేపట్టిన మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీరు సరిగ్గా లేదన్నారు. కార్పొరేట్ల లబ్ధి కోసమే కేంద్రం పరితపిస్తోందని విమర్శించారు టికాయత్.ఒక్క సాగు చట్టాల రద్దు కోసమే తాము పోరాడడం లేదన్నఆయన.. కనీస మద్దతు ధరల చట్టం తీసుకొచ్చేవరకు ఉద్యమిస్తామని తెలిపారు.సాగు చట్టాల రద్దుపై తమకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. విత్తన బిల్లు తీసుకురాకుండా ప్రైవేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్రం తాపత్రయపడుతోందని విమర్శించారు రాకేష్ టికాయత్. తెలంగాణ నుంచి బీజేపీకి ఓ పార్టీ మద్దతిస్తోందన్న టికాయత్..ఆపార్టీని ఇక్కడే అదుపు చేయాలన్నారు.వారు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# దాదాగిరీ

## ఫినిక్స్ ఫిక్సైతే.. విలనిజమే!






**కన్నేస్తే ఎవరి భూమైనా కబ్జాయే!**
**సినిమా స్టైల్లో ఫినిక్స్ అరాచకాలు**
**వింటే ఓకే..లేకుంటే బూతులు,బెదిరింపులు**
**హఫీజ్ పేటలో ఫినిక్స్ త్రివియం..**
**2వేల గజాలు కబ్జా !**
**కేసు కోర్టులో ఉండగానే.. నిర్మాణాలు!**
**ఫినిక్స్‌తో ప్రాణహాని-బాధితుల ఆర్తనాదాలు**
**బాధితులకు అండగా తొలివెలుగు**

**మీకు న్యాయం చేస్తాం.మీరు చర్చలకు రండి అని ఫినిక్స్ ఎం.డీ. గోపి కృష్ణ పిలిపించుకున్నారు. కానీ అక్కడ చర్చలు కాదు.చెప్పరాని విధంగా బూతులు తిట్టారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. నిన్ను నీ కుటుంబాన్ని అంతం చేస్తామని,నీకు నా ఎదురుగా నిలిచేస్థాయి లేదని హీనంగా చూశారని వణికిపోతున్నారు.**





హైదరాబాద్,
తొలివెలుగు క్రైంబ్యూరో:

ఫినిక్స్ భూ అరాచకాలకు హద్దుల్లేకుండా పోయింది.గచ్చిబౌలిలో గులాబీ గ్యాంగ్‌తో చేతులు కలిపి ప్రభుత్వ భూమిని కొల్లగొట్టిన అరోపణలు ఇప్పటికే ఎదుర్కొంటోంది ఫినిక్స్.తాజాగా హఫీజ్ పేట్‌లో తన ప్రాజెక్ట్‌కి ఆనుకుని ఉన్న2వేల127గజాల భూమిని కబ్జా చేశారు.ఒక మధ్యతరగతి కుటుంబం వేలకోట్లు ఉన్న కార్పొరేట్ కంపెనీతోపెట్టుకుంటే ఎలా ఉంటుందో సినిమాల్లో చూపించినట్లు అచ్చం అలాగే చేశారు.ఓ యువకుడు 6యేళ్లుగా సర్వం వదులుకొని ఆస్తిని కాపాడుకునే పనికే పరిమితం అయ్యాడు.అక్రమ కేసులు పెట్టించి బెదిరింపులకు పాల్పడ్డారు.1983 నుంచి ఉన్న పేపర్స్ ఫేక్ అంటూ.. అధికారులకు మేనేజ్ చేసి ఇటీవల ఇచ్చిన తప్పుడు సర్వే రిపోర్ట్ ని నిజమని నమ్మిస్తున్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్ నుంచి మొదలుకొని అన్నివ్యవస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు.అధికారపార్టీ తమదే అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. పోలీసులు అయితే చేతులెత్తేసి కబ్జాకోరులకు వత్తాసు పలుకుతున్నారు.

**రేట్లు పెరగడమే శాపం..?**

హఫీజ్ పేటలోని సర్వే నెంబర్ 77,83 లో 2 వేల 127 గజాల భూమిని 1983 తాంతిభాయ్ కొనుగోలు చేశారు. 7గుంటలు ఒక ప్లాట్,10 గుంటలు మరో ఫ్లాట్ ని

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఇగ షురూ.. చెయ్యుండ్రి!

### ఢిల్లీ టూర్‌పై పొలిట్రిక్స్!



హైదరాబాద్,తొలివెలుగు: కేంద్రంపై కేసీఆర్ చేసే యుద్ధం ఎంతపెద్ద జోకో మరోసారి రుజువైంది.తాడోపేడో తేల్చేస్తాం.. మోడీని కలుస్తాం అని ప్రెస్ మీట్‌లో తెగ ఊదరగొట్టిన ఆయన గప్‌చుప్‌గా పెట్టె బేడా సర్దేసుకుని వచ్చేశారు.అయితే దీన్ని కూడా

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## అన్నం పెట్టే చేతులు

### కాళ్లు పట్టుకుంటే..! ఇదేనా బంగారు తెలంగాణ..?



జనగామ,తొలివెలుగు: అన్నదాత అన్యాయం అయితుండనటానికి ఈ సంఘటన ఒక్కటి చాలదా.నాగలి కర్రు పట్టి సాళ్లు దున్నిన చేతులతోటే రాజకీయ నాయకులు,అధికారులకాళ్లు పట్టుకునే దుస్థితి రైతన్నకు ఏర్పడింది ఇయ్యాల.వర్షానికి ధాన్యం తడిసి నిస్సహాయ స్థితిలో ఉన్న రైతన్న, ఓ అధికారి కాళ్లమీద పడి అర్థించిన ఘటన జనగామలో చోటు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# పెద్దల ఎన్నిక.. ఇక పెద్దరికం ఔటే!

## గులాబీ పార్టీకి..గట్టు గుడ్ బై

**తొలివెలుగు ఊహించిందే జరిగింది!**
**గట్టు రామచంద్రారావుకు పొగ..కథనం!**
**తీవ్ర మనస్తాపంతో పార్టీని వీడిన గట్టు**
**త్వరలో మరింత ఖాళీకానున్నటీఆర్ఎస్**
**దళిత బహుజనులకు అవమానాలేనా!**



ఖమ్మం,తొలివెలుగు:

తొలివెలుగు ఊహించిందే నిజమైంది.గట్టు రామచంద్రరావును పొమ్మనక పొగబెడుతున్నారని తొలివెలుగు ముందే చెప్పింది. కేసీఆర్ తీరుపై ఆయన అసంతృప్తిలో ఉన్నారని,కేటీఆర్‌కు రాసిన సీక్రెట్ లెటర్ బయటకొచ్చిందని.. ఏ క్షణంలోనైనా ఆయన కీలక నిర్ణయం తీసుకుంటారని తొలివెలుగు చెప్పిన కొన్నిగంటల్లోనే గట్టు టీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పారు.బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ స్థానంలో ఖమ్మం నుంచి ఈసారి తనను ఎమ్మెల్సీ చేయాలని కేసీఆర్‌ను కోరారు గట్టు.దానికి ఆయనగతంలో ఓకే కూడా చెప్పారట. కానీ..సడెన్‌గా తాత మధు ఎంట్రీ ఇచ్చారు.దీంతో తీవ్ర అసహనానికి గురైన గట్టు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఓ సీక్రెట్ లెటర్ పంపారు.కేసీఆర్ అభిమానాన్ని,గుర్తింపును పొందడంలో తానుఫెయిల్ అయ్యాయని ఎంతోబాధతో లేఖరాశారు గట్టు. నిన్నగాక మొన్నఅమెరికా నుంచి వచ్చిన మధుకి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు..తాను ఎంతో సీనియర్‌ని అయినా కూడా

పూర్తి కథనం.. https://tolivelugu.com/






## ఎన్జీటీ సీరియస్!

హైదరాబాద్,తొలివెలుగు:తెలంగాణ ప్రభుత్వంపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ చెన్నైబెంచ్ సీరియస్ అయింది. సచివాలయం కూల్చివేత విషయంలో కౌంటర్ దాఖలు ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణ అనుమతులు లేకుండా తెలంగాణ సచివాలయాన్నికూల్చేశారనిరేవంత్‌రెడ్డిఎన్జీటీని ఆశ్రయించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కంగనాకు సమన్లు!

ఢిల్లీ,తొలివెలుగు: సిక్కులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను బాలీవుడ్ వివాదాస్పద నటి కంగనా రనౌత్ కు ఢిల్లీ అసెంబ్లీ ప్యానెల్ కమిటీ సమన్లు జారీ చేసింది.ఆప్ నేత రాఘవ చద్దా ప్యానెల్ ముందు డిసెంబర్ 6న హాజరుకావాలని ఆదేశించింది. కంగనా వ్యాఖ్యలు సిక్కుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఢిల్లీ అసెంబ్లీ ప్యానెల్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# కేసీఆర్ రైతుద్రోహి

**రెండు రోజుల దీక్షకు ప్లాన్**
**టీఆర్ఎస్ ఎన్నారై సెల్ అమెరికా కన్వీనర్ అభిలాష్ చేరిక**
**దొర పతనం మొదలైందన్నరేవంత్**



హైదరాబాద్,తొలివెలుగు:

కేసీఆర్ ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి వచ్చిన లాభమేంటో చెప్పాలని నిలదీశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.టీఆర్ఎస్ ఎన్నారై సెల్ అమెరికా విభాగం కన్వీనర్ అభిలాష్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వందలాది మంది అనుచరులతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఆసుపత్రిలో మంటలు..!

సిద్దిపేట,తొలివెలుగు: సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ఐసోలేషన్ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అర్ధరాత్రి దాటాక మంటలు వ్యాపించినట్లు రోగులు, సిబ్బంది తెలిపారు.తామంతా భయంతో బయటకు పరుగులు తీశామని చెప్పారు.సమాచారం అందుకున్నపోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వ్యాపించినట్లు చెబుతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వాహనం నుజ్జు నుజ్జు...సిఐ మృతి

విశాఖ,తొలివెలుగు: విశాఖపట్నం జిల్లా ఎండాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో త్రిటౌన్ సిఐ ఈశ్వర రావు మృతి చెందారు.గురువారం తెల్లవారుజామున విధులు ముగించుకుని మధురవాడ వైపు వెళ్తున్న పోలీసు వాహనం ఎండాడ ఏసీపీ కార్యాలయం దగ్గరలో ప్రమాదానికి గురైంది.పోలీసు వాహనాన్ని గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఘటనలో 3టౌన్ సిఐ ఈశ్వరరావు ఘటనా స్థలంలోనే మృతి చెందారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పంట కాలువలోకి.. కాలేజ్ బస్

విశాఖ,తొలివెలుగు:విశాఖలో ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు పంట కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. పెందుర్తి మండలం రాంపురం గ్రామం నుంచి గాయత్రి ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు వెళ్తోంది. అనుకోకుండా బస్సు అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సింహాచలంతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సీఎం సారీ చెప్పాల్సిందే..!

మంగళగిరి,తొలివెలుగు:తెలుగు మహిళా నేతల్నిపోలీసులు వేధిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు. అనంతపురంలోని తెలుగు మహిళా బీసీ నేతల ఇళ్లలోకి వెళ్లి పోలీసులు సోదాల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. బూతులు మాట్లాడిన వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలను వదిలేసి అలా మాట్లాడొద్దన్నందుకు తెలుగు మహిళలను వేధిస్తారా?అని ప్రశ్నించారు. మహిళల?వ్యక్తిత్వాన్ని కించపరిచేలా? మాట్లాడిన వైసీపీ ప్రజాప్రతినిధులకు భద్రత పెంచిన ప్రభుత్వం..తెలుగు మహిళలను అరెస్టు చేస్తామని బెదిరించటం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు అచ్చెన్నాయుడు. అరెస్ట్ చేయాల్సింది తెలుగు మహిళలను కాదు..అసెంబ్లీ సాక్షిగా మహిళా లోకాన్ని అవమానించిన వైసీపీ మంత్రి,ఎమ్మెల్యేలను అని చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జైలుకు చిట్ ఫండ్ యజమాని!

హన్మకొండ, తొలివెలుగు: హన్మకొండలోని అచల చిట్ ఫండ్ యజమాని పంచగిరి సత్యనారాయణను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అన్నపూర్ణ అనే మహిళ పదిలక్షల విభాగంలో మూడు చిట్టీలు వేసింది. వాటి కాల పరిమితి ముగిసిపోయింది. తన మూడు చిట్టీల డబ్బులు ఇవ్వమని ఆచల చిట్‌ఫండ్ నక్కలగుట్ట బ్రాంచ్‌లో అడిగింది. అదిగోఇదిగో అనిదాటవేస్తూ వచ్చారు. ఎన్నిసార్లు అడిగినా ఇవ్వకపోగా సంస్థ యజమాని పంచగిరి సత్యనారాయణ బెదిరింపులకు పాల్పడ్డాడు. తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకపోగా బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తగిన సాక్ష్యాధారాలను చూపడంతో పోలీసులు విచారణ జరిపి చిట్ ఫండ్ యజమాని సత్యనారాయణను అరెస్ట్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏపీలో టీడీపీ నేతలపై కేసులు

విజయవాడ,తొలివెలుగు: కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం భవానీపురం పీఎస్ లో టీడీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక అనంతరం ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహించారనే కారణాలతో మాజీ మంత్రి దేవినేని ఉమతో పాటు పలువురు నాయకులపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. 341,149,143,188 సెక్షన్ల కిందకేసులుపెట్టారు పోలీసులు. 144సెక్షన్ అమల్లో ఉండగా నిబంధనలు ఉల్లంఘిం చడం.. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించడం వంటి కారణాలతో కేసులు నమోదు చేసినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## చర్చిలో లోకేష్ ప్రార్ధనలు

గుంటూరు,తొలివెలుగు: గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకానిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటించారు. గ్రామంలోని హొసన్నమందిరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం స్థానికులను కలిశారు. గ్రామంలో ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్తలు,నాయకుల ఇళ్లకు వెళ్లారు లోకేష్. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇది రాజారెడ్డి రాజ్యాంగమే..!

మంగళగిరి,తొలివెలుగు:మహిళలను అవమానిస్తూ వైసీపీ ప్రభుత్వం నీచ రాజకీయాలకు పాల్పడుతోందని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు. గౌరవ చట్టసభలో భువనేశ్వరిపై లేనిపోని నిందలు వేసిన వైసీపీ ఎమ్మెల్యేలను దిశా చట్టంకింద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు స్వప్నఇంటి వద్ద పోలీసులు ఎందుకు నానా రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. మహిళల ఇంటికి వెళ్లి పోలీసులు సోదాలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని అడిగారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# భానుప్రసాద్ కే ఎందుకు..?



### కేసీఆర్‌కు బహుజనుల ప్రశ్న
### ఉద్యమంలో మేం లేమా..?
### ఎస్టీ, ఎంబీసీ, ముస్లింలంటే చిన్నచూపా!
### దళిత బహుజనుల దగా ఎంతకాలం?

హైదరాబాద్,తొలివెలుగు:

అవసరం ఉన్నంతసేపు తన మాటల గారడీతో మాయ చేయడంలో కేసీఆర్‌ను కొట్టినవారు లేరు. అదే అవసరం తీరాక ఎలాంటి సినిమా చూపిస్తారో కూడా తెలిసిందే. టీఆర్ఎస్ ఏర్పడిన నాటి నుంచి..మొన్న ఈటల రాజేందర్ పార్టీ నుంచి బయటకు వచ్చేదాకా ఎన్నో ఉదాహరణలున్నాయనేది రాజకీయ పండితులవిశ్లేషణ. ఇప్పుడుఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అది మరోసారి రుజువైంది. లోకల్ బాడీ కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాత వారందరినీ పక్కన పెట్టేశారు కేసీఆర్. కానీ..భాను ప్రసాద్ కు మాత్రం కరీంనగర్ నుంచి మరోసారి అవకాశం కల్పించారు. మహబూబ్ నగర్ నాయకుల ఒత్తిడితో ముందుగా ప్రకటించిన సాయిచందుని పక్కన పెట్టి తిరిగి దామోదర్ రెడ్డికే ఛాన్స్ ఇచ్చారు. ఈ అంశాలన్నింటినీ బేరీజువేసుకుని దీనికి రెండు కారణాలను చెబుతున్నారు విశ్లేషకులు. ఒకటి..ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్సీ పదవి కోసం వచ్చిన వారందరికీ ఒకసారి అవకాశం కల్పించారు కేసీఆర్. వారితో అవసరంతీరిపోయిందికాబట్టి మరోసారి ఛాన్స్ఇవ్వకూడదని భావించారు. అందుకే వారిని రెండోసారి ఎమ్మెల్సీ చేసేందుకు సుముఖత చూపలేదు. రెండోది.. భానుప్రసాద్ తమ సామాజిక వర్గం అనే ఉద్దేశంతో ఇంకోసారి అవకాశం ఇచ్చారని..మిగిలిన వాళ్లను పక్కన పెట్టారని అంటున్నారు విశ్లేషకులు. మహబూబ్ నగర్ రెడ్లు.. దామోదర్‌ని కాదని సాయిచందుకి ఇస్తే తాము గెలిపించమని కేసీఆర్‌కి తెగేసి చెప్పారట. ఆ తిరుగుబాటును తట్టుకోలేక దామోదర్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గి సాయిచందుకి హ్యాండిచ్చి మళ్లీ ఆయనకే అవకాశం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రైతుల పొట్ట కొట్టొద్దు..!

సూర్యాపేట,తొలివెలుగు:వానాకాలం పంట కొనుగోలు చేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ ఆదేశాలతో రాష్ట్రమంతా ధర్నాలు నిర్వహిస్తున్నారు నేతలు. ఈ క్రమంలోనే సూర్యాపేటలో భారీ ర్యాలీ నిర్వహించిన దామోదర్ రెడ్డి.. తర్వాత కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలో వరి పండించిన రైతుల పరిస్థితి ఆత్యంత దయనీయంగా మారిందన్నారు దామోదర్ రెడ్డి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు బాధ్యతలు ఒకరిపై ఒకరు వేసుకుంటూ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## శ్రీశైలం వెళ్లి మరీ..!

కర్నూలు,తొలివెలుగు: హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శ్రీశైలంలో ఆత్మహత్య చేసుకుంది. అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తట్టుకోలేక బలవంతంగా తనువు చాలించినట్టు తెలుస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌కు చెందిన అభిలాష్ రెడ్డి,మౌనిక భార్యాభర్తలు. వృత్తి రీత్యా ఇద్దరూ కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే. అయితే వివాహంజరిగినప్పటి నుంచి కూడా అభిలాష్ అదనపు కట్నం కోసం వేధిస్తూ వచ్చాడు. విసుగుచెందిన మౌనిక రెండు నెలల క్రితం సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎన్టీఆర్..ఇది న్యాయమేనా?

### ● అత్తకంటే.. సినిమాలే ముఖ్యమా..!



మంగళగిరి,తొలివెలుగు: యంగ్ టైగర్ ఎన్టీఆర్‌పై టీడీపీ నేత వర్ల రామయ్య వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిపై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు నిరసనగావర్ల రామయ్య నిరసన కార్యక్రమంచేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ వైసీపీ నాయకుల తీరుపై ఎన్టీఆర్ స్పందించిన తీరుబాగా లేదన్నారు. భువనేశ్వరి మేనల్లుడిగా ఎన్టీఆర్ విఫమయ్యారని అన్నారు వర్ల. మేనత్త ను నొటికొచ్చినట్లు అంటే మేనల్లుడిగా ఆయన సరిగ్గా స్పందించలేదని, ఈ విషయాన్ని నేను కాదు ప్రజలే అనుకుంటున్నారని అన్నారు. సినిమాల కోసం కుటుంబాన్ని నైతిక విలువలను వదులుకుంటారా అని ప్రశ్నించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అనుమానాస్పదం!

### ● సింగర్ తండ్రి మృతి!

బెంగళూరు,తొలివెలుగు:



ప్రముఖ సింగర్ హరిణి తండ్రి, సుజనా ఫౌండేషన్ సీఈవోగా ఉన్న ఏ.కే.రావు అనుమానాస్పద స్థితిలో బెంగళూరులో మరణించారు. ఆయన మృతదేహాన్ని బెంగళూరులోని ఓ రైల్వే ట్రాక్‌పై పోలీసులు గుర్తించారు. ఏకే రావు కుటుంబంతో కలిసి హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. అయితే గత వారం రోజులుగా ఏకే రావు కుటుంబ సభ్యులతో సహా అదృశ్యమయ్యారు. ఎక్కడికి వెళ్లారో స్పష్టత రాలేదు. కానీ హఠాత్తుగా ఆయన మృతదేహం రైలు పట్టాలపై కనిపించింది. అయితే తన తండ్రిది ఖచ్చితంగా హత్యేనని సింగర్ హరిణి అనుమానిస్తున్నా రు. ఈ మేరకు బెంగళూరు పోలీ సులకు ఫిర్యాదు చేశారు హరిణి. కేసు నమోదు చేసుకున్న పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే పోస్ట్ మార్టం కూడా నిర్వహించారు. ఆ రిపోర్టులు రావాల్సి ఉంది. కాగా ఏకే రావు మృతదేహం రైల్వే ట్రాక్‌పై దొరికిన తర్వాత అప్పటి వరకూ ఆచూకీ లేని కుటుంబసభ్యులు బెంగళూరులోని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వాడు మనిషా.. మృగమా?

### మహిళా కమిషన్ సీరియస్

అనంతపురం, తొలివెలుగు:




అనంతపురం జిల్లా గుంతకల్లులో కన్నతండ్రే కూతురిపై లైంగికదాడికి పాల్పడి గర్భవతిని చేసిన ఘటనపై సీరియస్ అయ్యారు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ. ఘటన పూర్వాపరాలపై ఆమె ఆరా తీశారు. అనంతపురం జిల్లా పోలీసు అధికారితో మాట్లాడిన వాసిరెడ్డి పద్మ నిందితుడిపై కఠినచర్యలకు ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం రోజే ఇలాంటి ఘటన వెలుగులోకి రావడం విచారకరమన్నారు. ఇంట్లోనే రక్షణలేని పరిస్థితి, పరిచయస్తులే లైంగికదాడికి పాల్పడటం దారుణమన్నారు. ఇక ముఖ్యమంత్రివైఎస్ జగన్ మహిళా భద్రతకు సంబంధించి అత్యున్నత స్థాయి నిర్ణయాలు అమలు చేస్తున్నారన్నారు పద్మ. మహిళా భద్రత కోసం రూపొందించినదిశ యాప్ వినియోగంపై అందరూ ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఇళ్లల్లో చెప్పుకోలేని వేధింపుల నుంచి కూడా దిశ యాప్ వినియోగంతో రక్షణ పొందవచ్చని వాసిరెడ్డి పద్మ అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# 104 డ్రైవర్లు.. నూటొక్కకష్టాలు

**తొలివెలుగు స్పెషల్ స్టోరీ**

భద్రాద్రి, తొలివెలుగు:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 104 వాహనాల డ్రైవర్లు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో కాలం గడవటం ఇబ్బందిగా మారింది. దీంతో డ్రైవర్‌లతో పాటు మిగిలిన సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనంతటికి కారణం డిఈఓ రామకృష్ణ ప్రసాద్ అని వారు చెబుతున్నారు. ఆఫీసర్ హోదాలో ఉన్నఆయన అందరు ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారనిఈయనతోపాటు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ,డిఎం అండ్ హెచ్ఓ శిరీష కూడా ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని చెబుతున్నారు. రన్నింగ్‌లో ఉన్న వాహనాలను కూడా ఆపివేసి వేరే పనులు చెబుతున్నారని.. గట్టిగా నిలదీస్తే మారుమూల ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని వాపోతున్నారు. పిఎఫ్‌లలో కూడా గోల్ మాల్ జరిగిందని,ఆవివరాలను అడిగితే ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నెల రోజుల క్రితం 104కి సంబంధించి 80లక్షల రూపాయల బిల్లులు వచ్చాయని అయినా సరే మా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క జిల్లాలలో వాహనాలు తిరుగుతున్నప్పటికీ మా జిల్లాలో మాత్రం రన్నింగ్ బళ్ళు కూడా తిరగడంలేదనివారుచెబుతున్నారు. దీనిపై వెంటనేపై అధికారులు



చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని కోరుతున్నారు. బంగారు తెలంగాణలో మమ్మల్ని పట్టించు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



### చాలీచాలని జీతాలు..ఆకలి కేకలు
### నెలజీతం వస్తేనే..కుటుంబం బతకాలి!
### పేదలపై కక్షగట్టిన పెద్ద అధికారి
### 104 డ్రైవర్లపాలిట విలన్ డిఈఓ రామకృష్ణ
### 80 లక్షల బిల్లులు వచ్చినా.. ఇవ్వటం లేదు